సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
శనివారం | పేజీలు : 8 | 13 ఏప్రిల్ 2024





# కేటీఆర్‌కు కౌంటర్

- నేను డమ్మీ కాండేట్ అయితే నాకు జడ్పీ చైర్ పర్సన్ పదవి ఎందుకు ఇచ్చారు
- కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
- మేడ్చల్ లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి.

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి డమ్మి క్యాండేట్ అయితే తనకు వికారాబాద్ జిల్లా చైర్మన్ పదవి తనకు ఎలా ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. తమకు కూడా మాట్లాడే సమయం వస్తుందని అప్పుడు మాట్లాడతామన్నారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని ఆ అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అన్నారు. గతంలో రేవంత్ రెడ్డిని ఏ విధంగా అయితే కార్యకర్తలు కష్టపడి గెలిపించారో అదే విధంగా తనను సైతం భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో తాను అన్నిట్లో ముందుండి తమ కాంగ్రెస్ కార్యకర్తలు గెలిపించుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, తదితరులు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్ లో చేరిన చేవెళ్ల బిఆర్ఎస్ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి
- ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపు కృషి చేద్దాం
- జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(ఏప్రిల్12):బీఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జి పామేన భీం భరత్ సమక్షంలో మిగతా 3లో

## సూర్య కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

- నాగిరెడ్డి కొంటాను సందర్శించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు
- చెరువు కట్టను తవ్వడం చట్టరీత్యా నేరం
- కట్టను తొవ్వితే చర్యలు తప్పవు
- రెవెన్యూ అధికారులు



పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఏప్రిల్12):కలెక్టర్ సార్...మా చెరువును కాపాడండి అనే శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పధించారు.కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాలతో జనగాం గ్రామంలోని నాగిరెడ్డి కుంటను శుక్రవారం మధ్యాహ్నం ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న చెరువు కట్ట తవ్వకాలు ఆపివేసి, చెరువు కట్టను తవ్వటం చెట్టరీత్య నేరమని,వెంటనే తవ్వకాలను ఆపివేయాలని రియాల్టర్‌ను ఆదేశించారు.ఇకపై యంత్రాల సహాయంతో తవ్వకాలు చేపడితే కేసు చేస్తామని హెచ్చరించారు. కట్టను తవ్విన వ్యక్తి అధికారులకు మా దగ్గర ఉన్న పత్రాలను చూపెందుకు సోమవారం వరకు గడువు ఇవ్వాలని కోరగా గడువు ఇచ్చినట్టు సమాచారం. కాగా సదరు వ్యక్తి చెరువు కట్టను తవ్వడం చట్టరీత్య నేరమేనని అధికారులు పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఇట్టి విషయం పై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాలి.



చెరువును పరిశీలిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు.

# ఆందోళనలో జర్నలిస్టుల జీవితాలు

- యువ ఫోటో జర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభలో వక్తల అభిప్రాయం
- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వృత్తిలో సవాళ్లు, విపరీతమైన పని ఒత్తిడి, సమయ పరిమితులు, తక్కువ వేతనాలతో జర్నలిస్టుల జీవితాలు ఆందోళన కరంగా మారాయని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ 41 సంవత్సరాల చిన్న వయస్సులో మన మధ్య నుండి అతని ఆకస్మిక అదృశ్యం, దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ఇటీవలే గుండెపోటుతో మరణించిన యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సభ కు తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్ అధ్యక్షత వహించగా కె. శ్రీనివాస్ రెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాజా విరహత్ అలీ, హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్టు ప్రధాన కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ , నర్రె రాజేష్ సతీమణి లావణ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం తరఫున నర్రె రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ఫోటోజర్నలిస్టులు మరియు వీడియో జర్నలిస్టులు ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు తమ కెమెరాలలో బంధిచడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, వృత్తిలో ఉండే కష్టనష్టాల గురించి పెద్దగా పట్టించుకోకుండా వారి చుట్టూ ఉన్న కఠినమైన వాస్తవాల చిత్రాలు ప్రపంచం ముందు ఉంచేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. హింసాత్మక సంఘటనలు చిత్రించే సమయంలో మరణించడం, గాయాలవడం తోపాటు వృత్తి ఒత్తిడితో ఫోటోజర్నలిస్టుల ఆరోగ్యాలు క్షిణిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా పత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా సేవలందించిన నర్రె రాజేష్, ఎంతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడని ఆయన కొనియాడారు. మీడియాకు ఫోటో జర్నలిస్టులు కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. పత్రికల్లో వార్తలకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోలేనని, ఆ ఫోటోల కోసం ఫోటో జర్నలిస్టులు పడే తిప్పలు వర్ణనాతీతమని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పాత్రికేయ వృత్తి అభద్రతా, అత్యంత ప్రమాదకరమైనట్లు ప్రజాస్వామిక దేశాలకు ఐక్యరాజ్య సమితి ఎప్పుడో సూచించిందని ఆయన గుర్తుచేశారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మీడియా సంస్థల యాజమాన్యాలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. నర్రె రాజేష్ భార్యకు పెన్షన్ తోపాటు అయన పిల్లలకు విద్యనందించడానికి మీడియా అకాడమీ సహాయం అందజేస్తుందని కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ మాట్లాడుతూ... ప్రాణాలను ఫణంగా పెట్టి మీడియా రంగంలో వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో లాఠీలను, తూటాలను, కేసులను లెక్కజేయకుండా ఫోటో జర్నలిస్టులు పోషించిన సాహసవంతమైన పాత్ర అభినందనీయమన్నారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నాటి నుండి నేటివరకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎప్పుడూ చిరునవ్వులతో పలకరించే రాజేష్ ఆకస్మిక మృతి తమను ఎంతో కలచివేసిందని, అతని కుటుంబానికి చేయూతనిస్తామని విరాహత్ పేర్కొన్నారు. హెచ్యూజే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ... నర్రె రాజేష్ మృతితో తమ సంఘం క్రియాశీలక సభ్యుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, జేఎన్జేహెచ్ఎస్ అధ్యక్షులు బొమ్మగాని.కిరణ్ కుమార్, అధికసంఖ్యలో ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు చెన్నమనేని స్రవంతి ప్రచారం

హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం గెలిపించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి కరపత్రాలు అందజేసి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రశ్నించి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారని కార్పొరేషన్లు పెట్టి, తప్పుడు జి ఎస్ డి బి ప్రకటించి ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలవుతాయో లేదో అన్న సోయి ఉండాలి కదా అని. సోయి ఉండి, ఎన్ని అబద్ధాలైనా చెప్పి, అవగాహన ఉండి హామీలిచ్చారన్నది కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు. ఐదు దశాబ్దాల పాటు



దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని స్వతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని ప్రచారం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. మహిళలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## శివ సాయి కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : బోయిన్ పల్లి డైరీ ఫామ్ రూట్ లో శ్రీనివాస్ రెడ్డి, మనోహరల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ సాయి బాంకెట్ హాల్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఇలాంటి బాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు అడ్డంగా దొరికిన పేకాటరాయుళ్లు

### మాదాపూర్‌లో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : రహస్యంగా పేకాట స్థావరంలో పేకాట ఆడుతున్న 9మందిని పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ. 2.71 లక్షల నగదు, 9 మొబైల్ ఫోన్ లు, 2 సెట్ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రనాయక్ తండాలోని ఓ అపార్ట్మెంట్లో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ టీమ్, మాదాపూర్ పోలీసులు ఆ అపార్ట్మెంట్ పై గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. నిర్వాహకుడు ముద్దాల వెంకట కృష్ణారావు తో పాటు మొత్తం 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నగదు, సెల్ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్కు తరలించారు.

## సైన్స్ యూనివర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; చైతన్యపురి: సైన్స్ యూనివర్స్ ( స్పిరిచ్చువల్ ) ఆధ్యాత్మక విభాగం ధ్యానమనోప్రస్థానమ్, ఆధ్యాతిక విశ్వగురువు, వైజ్ఞానిక ఋషి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో ఈ రోజు చైతన్యపురిలో ఎల్.బి. నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ , చైతన్యపురి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గురుస్వామి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలవేంద్రం ఏర్పాటుచేయటం జరిగిందని,తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు వెంకటస్వామి, నర్సింహరెడ్డి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం

### నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజగిరి గడ్డపై ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని టీపీసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భూపతి రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహీధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాత కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు

● కార్యకర్తల కోసం మేము ఎల్లవేళలా అండగా ఉంటాం

● మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) :కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని పార్టీ కోసం కష్ట పడే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మర్చి పోదని,వారికోసం మేము ఎల్లప్పుడు అండగా ఉంటామని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం తూంకుంట మున్సిపల్ పరిధిలో మొగుళ్ల వెంకట్ రెడ్డి గార్డెన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపఅధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిని పట్నం సునీతమహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కష్టపడి పార్టీ కోసం పని చేస్తేనే మేము ఈ స్థాయిలో నిలబడి మీకు ఎల్లవేళలా పనిచేయడానికి మీ వెంట ఉంటామన్నారు. మేము మేము గతంలో జడ్పిటిసిగా ఎన్నో సంవత్సరాలు లోకంలో పనిచేశామని నేను లోకల్ కాదు అని కేటీఆర్ అనడం సరి అయినది కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలు ఓడొకటి ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఇంకా ఉండదు ప్రజలు గతంలో బుద్ధి చెప్పినట్టు ఇప్పుడు కూడా నేలమట్టం చేస్తారన్నారు. ప్రజలు బిజెపి టిఆర్ఎస్ మాయమాటలను ఇంకా నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఘనవిజయాన్ని సాధించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు అదే విధంగా ఈ పోరాటంలో కూడా కాంగ్రెస్ పార్టీ ని ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు విన్నవించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల నాడి తెలుసుకొని పనిచేస్తుందన్నారు. ఎవరో వచ్చి కల్లపల్లి మాటలు మాట్లాడితే ప్రజలు ఇంకా వినాలని కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నారని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లు పట్నం సునీత రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపిస్తానన్నారు. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అభిమాని స్టేజ్ పైకి వచ్చి సునీత రెడ్డి ముందట పాట పాడుతూ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సద్ది నిషిత రెడ్డిని నమ్మిన వాళ్లే మోసం చేశారా...?

● కాంగ్రెస్ పార్టీకి చేసిన 13 ఏళ్ల కృషి వృథానేనా...!

● ముఖ్యమంత్రి సైతం గుర్తుపట్టే నిషిత రెడ్డి కాంగ్రెస్ గూటికి వెళ్లనుందా..!● సీఎంఓ నుంచి పిలుపు వస్తె తప్పకుండా పార్టీలో చేరుత : నిషిత రెడ్డి

● పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నిషిత రెడ్డికి సముచిత స్థానం కల్పించండి : స్థానిక ప్రజలు



మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ సమక్షంలో పాదయాత్రలో పాల్గొన్న సద్ది నిషిత

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) :13 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు సద్ది నిషిత రెడ్డిని ప్రస్తుత జడ్పీటీసీ, అప్పటి బీఆర్ఎస్ మహిళ నాయకురాలు అమ్మగారి శైలజ రెడ్డి విన్నపం మేరకు కాంగ్రెస్ పార్టీని వదిలి గత ప్రభుత్వమైనా బీఆర్ఎస్ పార్టీలో ఎన్నికల ముందు మాజీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీలో చేరింది. తదనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సద్ది నిషిత రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం 13 ఏళ్లు పడ్డ కష్టం వృథా అయ్యింది. ఈ 13 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. రాజకీయంగా ఎంతో మంది అణగదొక్కాలని చూసినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మేడ్చల్ మండలంలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా సద్ది నిషితా రెడ్డి పేరు తెలియని వారుండరు. ఫైర్ బ్రాండ్ గా ఎదిగిన ఆమె ప్రస్థానం గురించి తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. పదమూడేళ్ళ క్రితం పార్టీలో చేరి పార్టీ కృషి కోసం నిత్యం కష్టపడి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకురాలిగా అనతికాలంలోనే ఎదిగినా తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. రాజకీయంగా అణగదొక్కాలని ఎంతో మంది చూసినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి మేడ్చల్ మండల రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించింది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్థానిక ఎమ్మెల్యే కేఎల్ఆర్ తో పాటు పాదయాత్రలో పాల్గొనడంతో పాటు గాంధీ భవన్ లో సైతం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి హయాంలో తన గ్రామంలో రెండంకెల సంఖ్యలో వృద్ధాప్య పెన్షలు ఇప్పించి వారి ఇంటి బిడ్డగా పేరు సంపాదించుకుంది. దీంతోపాటు గ్రామంలో చిన్నారులకు ట్యూషన్లు సైతం చెప్పి విద్యావంతులుగా తీర్చిదిద్దింది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న ఉద్దేశంతో గ్రామంలో పాఠశాల మూసివేయడంతో అప్పటి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాలను ఓపెన్ చేయించింది. గ్రామంలో ఎమ్మెల్యే కేఎల్లార్ సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సమస్యను పరిష్కరించడంతోపాటు డ్వాక్రా బిల్డింగ్, యూత్ బిల్డింగ్ నిర్మించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఎంతో మందికి ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి చేకూర్చింది. దీంతోపాటు గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయడానికి ఎవరు స్థలం ఇవ్వకపోవడంతో తన సొంత స్థలం ఇచ్చినట్లు తెలిపింది. సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించిన నిషిత ఎన్నో మైలురాళ్లు దాటింది.



**సోనియా గాంధీ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన సద్ది నిషిత రెడ్డి**

ముఖ్యమంత్రి సైతం గుర్తుపట్టే నిషితా రెడ్డి కాంగ్రెస్ గూటికి వెళ్లనుందా..:

ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2018లో మేడ్చల్‌లో నిర్వహించిన సోనియా గాంధీ భారీ బహిరంగ సభలో ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి సహకరిస్తున్న సద్ది నిషిత రెడ్డిని తన పక్క సీట్లో కూర్చోబెట్టుకుని సభ ఏర్పాట్ల గురుంచి ఆరా తీశారు. ఇదిలా ఉంటే 13 సంవత్సరాల పాటు పార్టీకి ఎనలేని కృషి చేసిన నిషిత రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సరైన విలువ ఇవ్వకపోవడం, పార్టీ సమాచారాలు తెలియజేయకపోవడం వల్లనే పార్టీ మారాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా పార్టీ కోసం సేవ చేసిన నన్ను సీఎం సార్ గుర్తించి సార్ నుంచి ఆహ్వానం వస్తే పార్టీలో చేరుతానని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.



సోనియాగాంధీ సభలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్న దృశ్యం

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

*మొదటిపేజీ తరువాయి...*

నగరంలోని రంజిత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీటీసీ సభ్యురాలుతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ఎంపీ రంజిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని, రంజిత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను పేదలకు అందేలా చూస్తానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు మద్దెల జంగయ్య, జనార్ధన్, మర్పల్లి సాయి కుమార్ రెడ్డి, పొట్ట దయాకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

# రేపు వీరసేవ సమాజం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 12)ః వీరసేవ సమాజం ఆధ్వర్యంలో రేపు ఆదివారం తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీరసేవ సమాజం అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరులోని వీర సేవ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# టీపీసీసీ కీసర మండల సేవా దళ్ అధ్యక్షుడుగా మహేంద్ర భూపతి



కీసర,మేజర్ న్యూస్:టీపీసీసీ కీసర మండల సేవా దళ్ అధ్యక్షుడుగా జనగం మహేంద్ర భూపతి నియమితులైన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్యక్షుడు ఎండి షఫీనుద్దీన్ శుక్రవారం మహేందర్ భూపతికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ భూపతి మాట్లాడుతూ కీసర మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన శక్తివంచన కృషిచేస్తానని తెలియజేశారు. పార్టీలోని ప్రతి నాయకుడిని, కార్యకర్తను కలుపుకొని రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తినమ్మకంతో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): కొడంగల్ 33 / 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ బుల్కాపూర్ ఫీడర్ పరిధిలోని బుల్కాపూర్, చిట్లపల్లి, ఐనన్‌పల్లి, ఖాజఅహ్మద్‌పల్లి, మైసమ్మతండా, పోచమ్మతండా గ్రామాల్లో ట్రీ ట్రిమ్మింగ్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్ 33 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, దుద్యాల ఎస్ఎస్ మెయింటెనెన్స్ పనుల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, దౌల్తాబాద్ 33 / 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ట్రీ ట్రిమ్మింగ్, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా శనివారం విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందని, ఆ రోజు ఎలాంటి ఎల్‌సీలకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి ఆయా మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇళ్ల వద్ద డబ్బులు వసూలు చేసిన కౌన్సిలర్లను పార్టీలో ఎలా చేర్చుకుంటారు : కనకాల నాగభూషణం

- పార్టీకి సేవ చేసిన వారిని కాదని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను పార్టీలో ఎలా చేర్చుకుంటారు
- బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకుంటే పార్టీ జెండా మోసిన మా స్థానం ఏంది : కనకాల నాగభూషణం
- అందరం కలిసికట్టుగా పార్టీకి పని చేద్దాం : మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధ సుధీర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కనకాల నాగభూషణం

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) :గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ ఇళ్లను నిర్మించుకుంటే తమ బిల్డింగులు(ఇళ్ల) వద్ద లక్షల్లో అక్రమంగా డబ్బులు వసూలు చేసిన గత బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటారని పార్టీ సీనియర్ నాయకుడు కనకాల నాగభూషణం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ లను ప్రశ్నించారు. శుక్రవారం ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కనకాల నాగభూషణం అనే నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న వారిని కాదని కొత్తగా చేరిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు ప్రాధాన్యత ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో కష్టాలు పడ్డామని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసులు సైతం ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకుంటే పార్టీకి సేవ చేసిన మాకు మా స్థానం ఏందంటూ ఆ పార్టీ సీనియర్ నాయకులను ప్రశ్నించారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నామని, పార్టీలో ఏం జరిగినా సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. పాత వాళ్ళను విస్మరిస్తూ పార్టీలో కొత్తగా వస్తున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలో లేకున్నప్పటికీ పదేళ్లు పార్టీ జెండాను మోస్తూ వచ్చామని, ఇప్పుడు మమ్మల్ని కాదని కొత్త వాళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు అంటూ విమర్శించారు. పార్టీలోకి కొత్తవారిని చేర్చుకునే ముందు కనీసం కార్యకర్తలతో చర్చించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడే కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చి టిక్కెట్లు కొనే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో రాకుండా చూడాలని కోరారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న నేతలు డబ్బులు సంచులతో కాంగ్రెస్ పార్టీలో వస్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో వేసే కమిటీలో అందరికీ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లే విషయం సైతం ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఎవరికి వారు సీఎం దగ్గరికి వెళ్లారని ఆరోపించారు. కార్యకర్తలకు ఎవరికీ సమాచారం ఇవ్వలేదని, గ్రూపు రాజకీయాలను పక్కన పెడితేనే పార్టీకి భవిష్యత్తు ఉంటదని సూచించారు.

**అందరం కలిసికట్టుగా పార్టీకి పని చేద్దాం : సుధీర్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనకాల నాగభూషణంతో పాటు పలువురు కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్పందించి మాట్లాడుతూ పార్టీలో అందరిని కలుపుకొని పనిచేస్తామని, పార్టీలో పాత కొత్త అంటూ ఏమీ లేదన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపిస్తామని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సుధీర్ రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీతామహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూటకో పార్టీ మార్చే కౌన్సిలర్లను నమ్మకు సీఎం సార్ : ప్రజలు

- చెప్పులు మార్చినంత సులభంగా పార్టీ కండువా మార్చిన కౌన్సిలర్లు
- అధికార పార్టీలోకి ప్రతిపక్ష కౌన్సిలర్లు భారీగా చేరికలు
- కొత్తగా పార్టీలో చేరిన వారికే ప్రయారిటి
- జెండా మోసిన క్యాడర్కు ప్రాధాన్యత కరువు
- పార్టీలో చేరిన వలస నేతలకు పక్కా హామీలా?



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) :అధికారమే పరమావధిగా కొందరు కౌన్సిలర్ల తీరుఇటు అధికారం చేజారిందో లేదో అటు అధికారపార్టీలో చేరారు. చెప్పులు మార్చినంత సులభంగా పార్టీ కండువాలు మార్చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారం పోగానే కారెక్కిన నేతలు మళ్ళీ ఇప్పుడు హస్తం దోస్తికి అర్రులు చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సకల భోగాలు అనుభవించిన లీడర్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి హంగామా కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. కొత్త సీసాలో పాత సారా అన్నట్లు అధికార కాంగ్రెస్లో చేరే వారంత మొన్నటి బీఆర్ఎస్ క్యాడరే. ప్రజలు ఏమి అనుకుంటారో అనే సంకోచం లేదు. ఎవరేమిచేరిన, అనుకుంటే నాకేంటి సిగ్గు అన్నట్లు క్షణాల్లో పార్టీ కండువాలు మార్చేస్తున్నారు. పొద్దున ఒక పార్టీకండువాతో కనిపించిన లీడర్లు సాయంత్రానికి ఏపార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. ఒకప్పుడుపలాన లీడర్ అంటే ఆ పార్టీ నేత అనే గుర్తింపు ఉండేది. నేడు ఎప్పుడు ఏ లీడర్ ఏ పార్టీలో ఉంటాడో...! మెడలో కండువా చూసి గుర్తు పట్టే పరిస్థితి.నాడు కేసిఆర్ పార్టీ విధానాలనే రేవంత్ అండ్ కోఅమలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ బడా నేతల నుంచికార్యకర్తలను వదలకుండా బీఆర్ఎస్ పార్టీలోజాయిన్ చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఉమ్మడి మేడ్చల్ లో ఇక అంతే సంగతి అన్నట్లుగా మారింది. నేతలు, క్యాడర్ పూటకో పార్టీ మార్చి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. ఈ రాజకీయాల్లో గందరగోళానికి దారి తీసింది. పదేళ్లు ఏకఛత్రాధి, పత్యంగా బీఆర్ఎస్ పరిణామం హవా కొనసాగింది. మొన్నటి ఎన్నికల్లో బొక్కబోర్లాపడ్డ బీఆర్ఎస్ నుంచి తిరుగుపయణం మొదలైంది.దీంతో బీఆర్ఎస్ లో ఆందోళన చెలరేగగా, భారీగాచేరికలతో కాంగ్రెస్లోలో కొత్త టెన్షన్ మొదలైం ది. పార్లమెంట్ ఎన్నికల వేళ పరేషాన్ అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**వలస నేతలతో పాత క్యాడర్ పరేషాన్..:**కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ అనేది అనాదిగా వినిపిస్తున్న రాగం. కానీ నేడు పరిస్థితి మారింది.రేవంత్ రెడ్డి భాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామస్థాయి వ్యవహారాలు కూడా పరిశీలిస్తున్నారని పార్టీ నేతలేమాట్లాడుకుంటున్నారు. నిజానికి కాంగ్రెస్ పాతతరంసంప్రదాయానికి తెరదించింది. అయితే చేరికలపైఫోకస్ పెట్టిన అధిష్టానం వలస నేతలకు గ్యారెంటీలుఇస్తోంది. జిల్లా నాయకత్వం పదవులు, ప్యాకేజీలుమాట్లాడం, పార్టీలో చేర్చుకోవడం చేస్తోంది. వచ్చీరాగానే వలస నేతలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పార్టీకష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిచిన పాత నేతలు,క్యాడర్ తమకు ప్రాధాన్యత తగ్గిందనే భావనలోనారాజ్ అవుతున్నారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టారని, అన్ని భరించి కాంగ్రెస్ పార్టీ జెండా వదలక పట్టుకున్న తమకు పార్టీలో గుర్తింపు తగ్గుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ ను బలహీనపరిచి, కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు ఆకర్ష్ మంత్రం ప్రయోగించిన రేవంత్ రెడ్డి పాత క్యాడర్ పై దృష్టి పెట్టలేకపోయారా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ కూడా ఇదే విధానం అవలంభించింది. దీంతో అవకాశం కోసం పార్టీలో చేరిన వారితో లాభం దేవుడెరుగు నష్టమే జరిగింది అనేది మొన్నటి ఎన్నికల్లో తేటతెల్లం అయ్యింది. ఇప్పటికే కాంగ్రెస్ గంప పూర్తిగా నిండిపోయింది. పార్టీ, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య బాగ పెరిగింది. పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే స్థానిక సంస్థల సమరం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో స్థానిక సంస్థల పదవులు, టికెట్ల కేటాయింపు కాంగ్రెస్కు ఇబ్బందికర పరిస్థితులకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. ఇలా వలస నేతలకు పదవులుఇస్తామని హామీ ఇస్తే నిజమైన పాత నేతలకు, క్యాడర్కు ఏమి ఇస్తారని కొందరు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రశ్నించారు. అనేక అవమానాలు తట్టుకుని, వేధింపులు భరించి పార్టీ కోసంనిలబడ్డ వాళ్ళను విస్మరిస్తే ప్రజల్లో కూడా కాంగ్రెస్చులకన అయ్యే వీలుంది.

**కొందరికి పార్టీలోకి నో ఎంట్రీ...:**మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, ఇంచార్జీలు పండ్బందీగా వ్యవహరిస్తున్నారు. గ్రూపు రాజకీయాలు మళ్ళీ తెరలేవడంలో అత్యాశకు మించి ఆశపడ్డ కౌన్సిలర్లు మాత్రం చేరికలలో ముందస్తుగానే గందరగోళంలో పడ్డారు. అయినా క్యాడర్తో సంప్రదించకుండా పార్టీలో చేర్చుకుంటున్నారు. దీంతో ఎలాంటి ఇబ్బందీ లేకుండా పోతుంది. కొందరు మాత్రం వచ్చినట్లు చేర్చుకోవడం, ఇంకా హామీలు ఇవ్వడం పాత క్యాడర్ను నిర్లక్ష్యం చేయడంతో కలవరం మొదలవుతుంది.

**అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకేనా..?**

ఆగమేఘాల మీద కాంగ్రెస్ పార్టీలో చేరే కౌన్సిలర్లంతా తమ ప్రాబల్యం కాపాడుకోవడానికి, అక్రమ కార్యకలాపాలకు అడ్డులేకుండా ఉండేందుకే అనే చర్చ జరుగుతోంది. ఇది వరకు పదవుల్లో ఉండి, చేసిన అవినీతి బయటపడకుండా పార్టీలో చేరుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివాదాస్పద ప్రజా ప్రతినిధులను, మాజీలను పార్టీలో చేర్చుకునే ముందు ఆలోచన చేయాలని క్యాడర్ కోరుతోంది. అడ్డగోలు చేరికలపై నష్టమా..? లాభమా..? అనే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆచితూచి నిర్ణయంతీసుకుంటుందా ? లేక ఆకర్ష్ మంత్రం ఇలాగే కొనసాగిస్తుందా? చూడాల్సిందే.

# ముచ్చటగా మూడోసారి మోదీని ప్రధానిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- కొండాను గెలిపించుకుందాం.. అభివృద్ధిని సాధిద్దాం..
- కొండా సతీమణి సంగీత రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు తాండూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి మోదీ మాత్రమే అని అన్నారు.దేశం కోసం,ధర్మం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని మోదీని ప్రజలంతా ఆదరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో గెలుపొందనున్నదని, ముచ్చటగా మూడో సారి మోడీ ప్రధానమంత్రి కనున్నారని ఆమె తెలిపారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకోసం అందరూ కృషి చేయాలని,ప్రజలకు అందుబాటులో ఉండే కొండా ను గెలిపించుకొని అభివృద్ధిని సాదించుకుందాం అని సంగీత రెడ్డి కోరారు. పేదల సంక్షేమం,అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అవుతుందని ఆమె పేర్కొన్నారు. సంగీత రెడ్డి వెంట బీజేపీ నేతలు: రమేష్ కుమార్, నగారా మల్లేశం, కృష్ణ,లలిత,తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): రోడ్డు దాటుతుండగా వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. మృతుడి కుమారుడు తలారి అశోక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు...రావుల్పల్లి గ్రామానికి చెందిన తలారి నర్సప్ప (50) శుక్రవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటి నుంచి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా హైదరాబాద్ నుంచి సేడం వైపు వెళ్తున్న టీఎస్ 13 యుడి 1707 నెంబరు గల టాటాఎస్ వాహనం అతివేగంగా వస్తూ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నర్సప్ప తలకు, కుడి కాలికి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు తలారి నరేశ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆటోలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై మృతుడి కుమారుడు తలారి అశోక్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన జల్పల్లి కాటేదాన్ హైదరాబాద్కు చెందిన డ్రైవర్ ఆకాశ్గిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భరత్రెడ్డి తెలిపారు.

# బీఆర్ఎస్లో అసంతృప్తి లేదు

- మండల అధ్యక్షుడు, దయానంద్ యాదవ్
- రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే ముందున్న లక్ష్యం



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) :మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఉమ్మడి మండల కేంద్రమైన మేడ్చల్ ఉద్యమాలకు పురిటి గడ్డ అయిన మేడ్చల్ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో అందర్నీ కలుపుకొని సమన్వయంతో పని చేస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదని కేవలం ఎన్నికల్లో లబ్ది పొందడానికే కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. మండల నాయకులతో పాటు సీనియర్ నాయకులు అందరం ముందుకు సాగుతూ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని దయానంద్ యాదవ్ తెలిపారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- బీజేపీలో చేరిన యువ నాయకుడు వడ్ల నందు, కోట్‌పల్లి ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు
- ఒక్కొక్కరుగా కారు దిగి కమలం, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు
- మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఒంటెద్దు పోకడల కారణంగానే బీఆర్ఎస్‌ను వీడుతున్న పార్టీ నాయకులు
- వికారాబాద్ నియోజకవర్గంలో రోజు రోజుకు వీక్ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్12)ఃపార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంగా వికారాబాద్ నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది.బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు చాలా మంది బీఆర్ఎస్‌ను వీడి ఇతర పారీల్లో చేరారు.అంతే కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్ ఉద్యమకారులను,పార్టీ నేతలను పట్టించుకోలేదనే కారణంతో చాలా మంది పార్టీకి దూరంగా ఉన్నారు.పార్టీ నిర్వహించిన సమీక్ష సమావేశాలకు,ఇతర సమావేశాలకు కూడా తన అనుచరులకు తప్ప మిగతా పార్టీ నాయకులకు,మిగతా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలకు పోయారని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.ఆనంద్ తీరుపై విసుగు చెందిన చాలా మంది ఉద్యమకారులు,పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ నిర్లక్ష్య వైఖరి కారణంగానే వికారాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందామని, ఆనంద్‌ను పార్టీ పదవుల నుంచి తప్పించాలని పత్రిక ప్రకటనల్లో పేర్కొన్నారు. అయిన కూడా పార్టీ ఆదిష్టానం పట్టించుకోకపోవడంతో చాలా వరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్దమయ్యారు.వారం రోజుల క్రితం ధారూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్‌తో పాటు, నలుగురు సర్పంచులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.అదే విధంగా ఎంపి రంజిత్ రెడ్డి అనుచరులు చాలా వరకు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇటీవల చేరారు.తాజాగా శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు, తెలంగాణ విద్యార్థి విభాగం ఉద్యమ నాయకుడు వడ్ల నందు, కోట్ పల్లి ఎంపిపి ఎన్. శ్రీనివాస్ రెడ్డి,ధారూర్, కోట్ పల్లి మండలాల సర్పంచులు మూకుమ్మడిగా బీఆర్ఎస్‌ను వీడి బీజేపీ రాష్ట్ర కార్యాలయం రాజ్యసభ సభ్యులు డాక్టర్. లక్షణ్, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డిల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఆనంద్ తరుపున ఎంపి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ ముత్యం రెడ్డి,మరికొంత మంది సీనియర్ నాయకులు గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు.

వారు కూడా పార్లమెంటు ఎన్నికల తర్వాత ఇతర పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది.అదే విధంగా త్వరలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్,బీజేపీ పార్టీల్లో చేరనున్నారని సమాచారం.ఏది ఏమైనా వికారాబాద్ నియోజకవర్గంలో రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ వీక్ అవుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ ఆదిష్టానం వికారాబాద్ నియోజకవర్గంపై దృష్టి పెట్టి పార్టీని సెట్ చేయాలని బీఆర్ఎస్ అభిమానులు కోరుతున్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12)ఃపార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం బషీరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,నాయకులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, మాణిక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బంటు రాజు, సునిత దేవేందర్, రామ కృష్ణ, వెంకట్ రెడ్డి, బసంత్, వెంకటయ్య, నర్సింలు, సూర్య నాయక్, నర్సిరెడ్డి ,పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులకు దాదాపు 400 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుయ్యని సత్యనారాయణ రెడ్డి,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఫణిభూషణ్ నియామకం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్( ఐటీ సెల్ సోషల్ మీడియా ప్రోగ్రాం కోఆర్డినేటర్)గా ఫణిభూషణ్ చింతపల్లి ని నియమిస్తూ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నావజ్జుల నియామక పత్రాన్ని జారీ చేయగా, బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఫణి భూషణ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నుండి ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) రాష్ట్ర కార్యవర్గానికి కృత జ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణ చిత్తశుద్ధి అంకిత భావంతో బిజెపి పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయడంతో పాటు రాబో యే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలుపు కోసం సాయశక్తుల పనిచేస్తానని తెలిపారు.

# చేవెళ్ల ఎంపీ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలి

- పేదోడికి కాంగ్రెస్ పార్టీ అండ
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ గుప్తా, గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు అయబ్ ఖాన్, ముక్కంటి కురువ నర్సింలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు భాజపా దేశంలో రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని సూచించారు ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు పొందాలంటే చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో తాను ఎంపీగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉన్నానని అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. తనకు మరొకసారి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం, రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశం గుప్తా, హాజీం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి,మేజర్‌న్యూస్(ఏప్రిల్12)ఃమర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన మంగలి మహేశ్ శుక్రవారం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అట్టి విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సనగారి కొండల్ రెడ్డి మహేశ్ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా సొసైటీ చైర్మన్ సనగారి ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చిరంజీవి రెడ్డి, మల్లారెడ్డి, పాండు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడిన సీనియర్ నేత రాజేందర్ రెడ్డి

- పార్టీలో గౌరవం లేకపోవడంతోనే పార్టీకి రాజీనామా
- విలేకరుల సమావేశంలో వెల్లడి



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః బీఆర్ఎస్ పార్టీలో గౌరవం లేకపోవడంతోనే పార్టీ కి రాజీనామా చేస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో 2001 సంవత్సరం నుండి 23 సంవత్సరాలుగా పనిచేసినా పార్టీలో సరియైన గౌరవం ఇవ్వడం లేదని తెలిపారు.ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీకి పనిచేసిన వాళ్లకి సరైన గౌరవం ఇవ్వడం లేదని, ఉద్యమ సమయంలో సొంత డబ్బులను ఖర్చు చేసి పార్టీ కి పని చేసినప్పటికీ పార్టీలో నామినేట్ పెదవులు కానీ,ఇతర పదవులు గాని, బీఆర్ఎస్ పార్టీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. మండల బీఆర్ఎస్ పార్టీలో గ్రూపులుగా ఏర్పడి పార్టీ పదవులు,నామినేట్ పదవులు వారే తీసుకున్నా రని అన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు లాల్ మొహమ్మద్,ఖుద్రత్, కరీం,షాబుద్దీన్,మాజీ సర్పంచ్ చంద్రయ్య,శ్రీధర్,ఖయ్యూం, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సభ్యులు మద్దతు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ ఏకగ్రీవ తీర్మానం పత్రం ను గౌరవ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారికి వివేకానంద నగర్ లోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ గారికే ఉంటుంది అని అన్నారు. మా ముదిరాజ్ ల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని అన్నారు. బీసీల ఐక్యత ను చాటుదాం అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలువునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కోసం కృషి చేస్తాం అని అన్నారు. నిత్యం అందుబాటులో ఉండి ,మాకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటారు అని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని చెప్పారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారని ,మంచి మనసున్న వ్యక్తి ఆరెకపూడి గాంధీ నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి ని కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించు కుంటాం అని ముదిరాజ్ సంఘం నాయకులు ముక్తకంఠంతో తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని అన్నారు. ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు. కేసీఆర్ ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఏప్రిల్ 13 న చేవెళ్ల లో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను సమిష్టి కృషితో విజయవంత చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట బాల్ రాజు, తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సలహాదారుడు చిన్నోళ్ల శ్రీనివాస్ ,అధ్యక్షులు కనకయ్య ,జనరల్ సెక్రటరీ సత్యనారాయణ , రాములు ,నర్సింహ ,జంపయ్య, వెంకటేష్, రమణ, మల్లేష్, రామచందర్, రాముడు, హన్మంత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మే 29, 30 లలో బాల సాహిత్య సమ్మేళనం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మే 29,30 తేదీల్లో హైదరాబాదులో బాల సాహిత్య సమ్మేళనం – 2024 జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, బాలల కోసం రచనలు చేస్తున్నవారు పాల్గొంటారని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాషావికాసం, బడి పిల్లల్లో రచనా భిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెలకువలు, సంగీతం, నృత్యం,నాటకం, చిత్రలేఖనం,శిల్పం వంటి లలిత కళల పైన ప్రాథమిక అవగాహన మొదలైన సదస్సులు, గోష్ఠులు జరుగుతాయని తెలిపారు. ప్రతినిధులుగా పాల్గొనదలిచేవారు ఈనెల 30వ తేదీలోగా 960 3727 234 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కే. ఐ వరప్రసాదరెడ్డి వారి మాతృమూర్తి శాంతమ్మ గారి సంస్మరణార్థం గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారని శివారెడ్డి, చెన్నయ్య వివరించారు.

## ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయని, ప్రతీ పండుగ ఉత్సవాల్లో అన్ని వర్గాలు పాలుపంచుకుని సామరస్య వాతావరణాన్ని ద్విగుణీకృతం చేయాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. మరొక మారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుంది అని – నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. నేరేడ్కో తెలంగాణ కొత్త కార్యవర్గ సమావేశం బంజారాహిల్స్ లోని నేరేడ్కో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మేకల విజయసాయి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్, లయన్ డా. వై.కిరణ్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వరరావు, డబ్ల్యూ జెడ్ బి ఏ జనరల్ సెక్రెటరీ కే.వి.ప్రసాదరావు కొత్త కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ గా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్, అడ్వైసర్ సత్యం శ్రీరంగం నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారులకు అండగా ఉంటుందని అన్నారు. ధరణి వల్ల నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ధరణి సమస్యలు నాలా సమస్యలు పరిష్కరించే విధంగా, నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## సమ్మారెడ్డిని కలిసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ సమ్మారెడ్డి, ప్రెసిడెంట్ కృష్ణారావు, జనరల్ సెక్రటరీ కట్టా శ్రీనివాస్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో క్షణం తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, ఆయా డివిజన్లలో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల బలాబలాలు, ఓటర్ల అవసరాలు, ప్రజల అభిప్రాయాలు, సామాజిక వర్గాలు, కుల సమీకరణాలు ఇలా ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషితో అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ లో పి ఎం జె జ్యువెలర్ షాప్ లో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, రవి ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రజలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే ఆనంద్
# ఇక రాజకీయ రిటైర్మెంట్ తీసుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ సర్వనాశనానికి కారణం ఆనందే..
- ఆనంద్ కేవలం 'వన్ టైమ్ ఎమ్మెల్యే'గా నిలిచిపోతాడు
- అతనికి రాజకీయ భవిష్యత్తు లేదు..
  ఆ పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లేదు..
- బీఆర్ఎస్ పార్టీ టైటానిక్ షిప్‌లాంటిది..
  పార్టీ మునిగిపోవడం పక్కా..
- బీజేపితోనే రాష్ట్రం సుభీక్షం....
- విలేకర్ల సమావేశంలో బీజేపి నాయకులు వడ్ల నందు

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 12)ః వికారాబాద్ నియోజవకర్గంలో బీఆర్ఎస్ పార్టీ సర్వనాశనానికి కారణం మాజీ ఎమ్మెల్యే ఆనందేనని ఆయన ఇక రాజకీయ రిటైర్మెంట్ తీసుకోక తప్పదని బీజేపిలో చేరిన వడ్ల నందు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగము నాయకులు వడ్ల నందు బీఆర్ఎస్ పార్టీని వదిలి హైదరాబాద్‌లో మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్‌లో కాలక్రమేన చీమలు పెట్టిన పుట్టలు పాములకు స్థలమైనట్లు ఎన్నో రోజులుగా అభివృద్ధి చేసిన పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వచ్చి పార్టీని భ్రష్టు పట్టించారన్నారు. ఆనంద్ ప్రజలను విస్మరించి తన స్వార్థం చూసుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఓటమిపాలు చేశారని గుర్తు చేశారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి ఓటమి ఖాయమన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రంజిత్ రెడ్డిపై గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక ఆరోపణలు చేశారని, దాన కుంభకోణం తదితర విషయాలు ప్రజలకు వివరించి గెలుపొంది, పార్టీ మారిన రంజిత్ రెడ్డికి ఇలా సపోర్ట్ చేస్తారో వేచి చూడాలని, రంజిత్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వికారాబాద్లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, చేవెళ్ల పార్లమెంటులో గడ్డం రంజిత్ రెడ్డి రాజకీయ రిటైర్మెంట్ తీసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలుగా ఒకే టీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్,కెసిఆర్ నమ్మిన బంటుగా పనిచేసిన తనను గుర్తించలేక పోయిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, 2018 లోని స్వచ్ఛభారత్ లో భాగంగా కొండాపూర్ కలాన్ తన సొంత గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తే స్వచ్ఛభారత్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని, యువకులు నాయకులు బిజెపి వైపు ముగ్గు చూపాలని అన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి బిజెపి వస్తుందని, మాదిగ సామాజిక వర్గం సైతం బిజెపికి సపోర్టుగా ఉన్నారని, మందకృష్ణ మాదిగ బిజెపికే మద్దతు తెలుపుతునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ నాయకులు రాజు నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు ఉన్నారు.



విలేకరుల సమావేవంలో సమావేశంలో మాట్లాడుతున్న వడ్ల నందు

# తాండూరులో ఖనిజ సంపద ఉన్నా అభివృద్ధి లేదు

- రోడ్ల దుస్థితి అస్తవ్యస్తంగా ఉంది
- బీజేపీకి పట్టం కడదాం మార్పు తెద్దాం
- కొండా సతీమణి సంగీతా రెడ్డి వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న కొండా సతీమణి సంగీతా రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః తాండూరు ప్రాంతంలో వివిధ రకాల ఖనిజ సంపద పుష్కలంగా ఉన్న అభివృద్ధి మాత్రం జరగడం లేదు అని దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శుక్రవారం నాడు తాండూరు విచ్చేసి స్థానిక వైద్యులతో హోటల్ హిమాలయాలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో పెద్ద ఎత్తున రాళ్ల గనులు, ఎర్రమట్టి, సుద్ద గనులు ఉన్నాయి అని అన్నారు. వాటి ఆధారంగా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతున్న ఎక్కడ అభివృద్ధి పనులు జరగడం లేదు అని తెలిపారు. రోడ్ల పరిస్థితి ఘోరంగా ఉంది అని ఆమె పేర్కొన్నారు. తాండూరు నుండి హైదరాబాద్ ఒక్క గంటన్నరలో చేరుకోవాల్సి ఉండగా మూడు గంటలకు పైగా సమయం పడుతుంది అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించలంటే పరిస్థితి ఘోరంగా ఉంటుంది అని అన్నారు. తన భర్త గతంలో ఎంపీగా పనిచేసినప్పుడు ఎంతో అభివృద్ధి సాధించారు అని ఆమె పేర్కొన్నారు. భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత మోడీది అని అన్నారు. ఎన్నో సహజ వనరులు పుష్కలంగా ఉన్న వికారాబాద్ జిల్లా అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అనుగుణంగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముందుకు సాగుతారు అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీ దేశంలో అత్యధిక స్థానాలలో విజయం సాధించి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుంది అని చేవెళ్ల పార్లమెంట్ లో కుడా అత్యధిక మెజార్టీనీ సాధించాలి అని సంగీత రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పాత కుంటలో గల గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగీత రెడ్డి వెంట బీజేపీ నేతలు రమేష్ కుమార్, నాగరం మల్లేశం, రజనీకాంత్,లలిత,తదితరులు ఉన్నారు.

# మోదీని మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలంతా సిద్ధం

- యాలాలలో బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కొండా సంగీతా రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ..రేంద్రమోదీని మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు. కొండా సంగీతా రెడ్డి చేవెళ్ల బిజెపి అభ్యర్థి,తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ ఆమె యాలాల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి మోడీ మాత్రమే అన్నారు. దేశం కోసం ధర్మం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న మోదీని ప్రజలంతా ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి బిజెపి ఘనవిజయం సాధిస్తుందని కొండా సంగీతారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, తాండూరు అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ బీజేపీ నాయకులు ఉపరి రమేష్, యం.నరేష్ మహరాజ్, మండల అధ్యక్షులు జంగం యాదగిరి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బోపి శ్రీహరి, నారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్,మధు గౌడ్ కాశినాథ్ పాల్గొన్నారు.



# తాండూరులో లక్ష ఇరవై వేలు స్వాధీనం

- టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః తాండూరులో శుక్రవారం నాడు ఉదయం టౌన్ పోలీసులు ఒక వ్యక్తి నుంచి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు తీసుకెళ్తున్న పవన్ కుమార్ అనే వ్యక్తి నుంచి డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తరలించడం తో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. తనిఖీల్లో భాగంగా ఈ డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం యబ్భై వేళా రూపాయలు నగదు దాటితే ఆధారాలు, రశీదులు తప్పనిసరిగా ఉండాలని,లేనిచో సీజ్ చేస్తామని ఆయన అన్నారు. ఇప్పుడు దొరికిన నగదును సీజ్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరరీ కి పంపినట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని లేనిచో చట్టరీత్య చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ప్రతి రోజు ప్రధాన ప్రాంతాల తోపాటు మిగితా చోట్ల కూడా తనిఖీలు చేస్తున్నట్లు సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు.

# నేడు తాండూరు సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం

- హాజరు కానున్నా సి. ఎం.సలహాదారుడు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః తాండూరు సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం నేడు శనివారం నాడు పట్టణ సమీపంలోని జీపిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు హాజరు కావాలని సెగ్మెంట్‌లోనీ తాండూరు టౌన్‌తో పాటు తాండూరు, బషీరాబాద్, యలాల్, పెద్దముల, కోట్ పల్లి, మండలాలకు చెందిన నేతలకు కార్యకర్తలకు సమాచారం పంపారు. ఈ సమావేశంకు ముఖ్యమంత్రి సలహారుదరు డు మరియు చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి ఇన వేం నరేందర్ రెడ్డి తో పాటు అభ్యర్థి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిదులు పేర్కొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన బీజేపీ

- యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో భారీ చేరికలు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః మండల పరిధిలోని ముకుందాపూర్ ,జక్కెపల్లి గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల సీనియర్ నాయకులు యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో యాలాల మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి దూకుడు పెంచింది. ఈసారి మళ్లీ కేంద్రంలో అధికారంలోకి రావాలన్న దృఢ సంకల్పంతో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంపై ప్రధానంగా ఫోకస్ చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచార రథచక్రాలు గ్రామాలను చుట్టేస్తున్నాయి లోక్ సభ ఎన్నికల ప్రచారం బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ముకుందాపూర్, జక్కెపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో మండల సీనియర్ నాయకులు యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మండల అధ్యక్షులు జంగం యాదగిరి, ప్యాట నారాయణరెడ్డి సమక్షంలో ముకుందాపూర్ గ్రామానికి చెందిన యువకులు మండల ఎస్టి మోర్చా అధ్యక్షుల సమక్షంలో పార్టీలో చేరికలు అనంతరం జక్కెపల్లి గ్రామం నుండి కుడా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు జుంటుపల్లి నారాయణ రెడ్డి, బీజేవైఎం యువకులు ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు జుంటుపల్లి అంబటి కాశీనాథ్,మండల ప్రధాన కార్యదర్శి జి అరుణ్ కుమార్,రాస్నం మధు గౌడ్,కాశీనాథం,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు.. బూత్ లెవెల్‌లో పట్టు బిగించాలి

## మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్: కీసర మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ లెవెల్ లో పట్టు బిగ్గించి విజయం వైపు దూసుకు వెళ్లేందుకు కృషి చేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పార్టీ నేతలను కోరారు. ఉమ్మడి కిసర మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు కార్యకర్తలే పట్టుకొమ్మలని అన్నారు. నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితోనే మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో గెలుపు సాధ్యమైతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ప్రజల అభీష్టమునకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది నిధులతో పనులు చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు తీసుకొచ్చి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేసి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు మరింత బాటలు వేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సమావేశంకు ముందు నేతలందరూ కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జంగయ్య యాదవ్, మేడ్చల్ - మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ, మాజీ ఎంపీపీ రామారం సుజాత, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఇదే మా ఆహ్వానం

- పెద్దఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన కీసర మండల అంబేద్కర్ సంఘం



కీసర,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత విశ్వరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని కీసర మండల అంబేద్కర్ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ మేరకు మండల సంఘం సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి వారం జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఇప్పటికి 115వ వారం పూర్తిచేసుకుందన్నారు. అందరి సమన్వయంతో మండల కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతిని కీసర ప్రధాన చౌరస్తాలో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వేడుకలకు ప్రముఖ వక్తలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని ఇందుకు మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, హక్కుల సాధన పోరాట యోధులు, అంబెద్కర్ అభిమానులు పెద్దఎతున్న పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, కోశాధికారి కనుకుంట శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శిలు కట్ట శంకరయ్య, మొరుగు నవీన్, బత్తుల అంజనేయులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీ గెలిపించాలి
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- చేవెళ్లలో కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన సబితా రెడ్డి



చేవెళ్లలో కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సభితా రెడ్డి,తదితరులు.



చేవెళ్ల,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్12)ఃవచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్లలో ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్న సందర్భంగా శుక్రవారం చేవెళ్లలోని ఫరా కళాశాల గ్రౌండ్ లో సభాస్థలంను మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ శాసనమండలి చెర్మెన్ స్వామిగౌడ్, నాయకులు, భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, కార్తీక్ రెడ్డి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు... కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది... అధికారంలోకి వచ్చి వందరోజులు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని వికారాబాద్ జిల్లాని ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాడని అన్నారు. కేసీఆర్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ఈ నెల 13 న చేవెళ్ల లో జరిగే కేసీఆర్ సభను లక్షమందితో సభకు విజయవంతం చేస్తున్నామని, సాయంత్రం 4:30 గంటలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజు, నాయకులు వెంకటేష్, నర్సింహులు, రాములు, మంగలి యాదగిరి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః తాండూరు మండల పరిధిలో జరుగుతున్న ఓ బాల్యవివాహాన్ని కరన్‌కోట్ పోలీసులు అడ్డుకున్నారు. కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ కొత్తలాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయితో శుక్రవారం వివాహం జరిపేందుకు కుటుంబీకులు నిర్ణయించారు. మల్కాపూర్ లో బాల్య వివాహం జరుగుతున్నట్లు కరన్‌కోట్ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం చైల్డ్‌లైన్ కమిటీ వద్దకు పంపినట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. అబ్బాయిలు, అమ్మాయిలకు పెళ్లి వయస్సు రాకుండా బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# వ్యాపారాల కొరకు రాలే, ప్రజా సేవకై వచ్చా...

## మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునిత మహేందర్ రెడ్డి



**అన్నోజిగూడలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సునిత మహేందర్ రెడ్డి.**

ఘట్ కేసర్ రూరల్,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12): వ్యాపారాలు చేసుకుని ఆస్తులు కాపాడుకునేందుకు ఓట్ల కోసం రాలేదు. ప్రజా సేవే లక్ష్యంగా పని చేసేందుకు వచ్చానని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునిత మహేందర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో శుక్రవారం సాయంత్రం ఘట్ కేసర్, పోచారం మున్సిపాలిటీ లతో పాటు ఘట్ కేసర్ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమే పాల్గొన్నారు. నేను జడ్పీ చైర్మన్ గా 20 సంవత్సరాలుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలకు స్థానికంగా ఉంటు సేవలు అందిస్తున్న. ఎక్కడి నుంచో వచ్చినోళ్లు నాన్ లోకల్ అంటున్నారు. వారికి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టాలని కోరారు. ఇంటింటి వెళ్లి కాంగ్రెస్ ఆరు పథకాలను ప్రచారం చేయాలన్నారు. దేశంలో నెలకొన్న ఆరాచకాలను అరికట్టి అందరికి సమాన హక్కులు కావాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయన్నారు. పార్టీ ప్రతిష్టతకు పని చేసిన ప్రతి ఒక్కరికి జరిగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అయా మున్సిపాలిటీలు, మండల శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజన యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ




బంటారం, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 12)ః బంటారం మండల పరిధిలోని మద్వాపూర్ గ్రామంలో శుక్రవారం బహుజన యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని యువజన సంఘ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంటారం జడ్పిటిసి సంతోషా రాజు, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోటపల్లిసంతోష రాజు మరియువికారాబాద్ జిల్లా బహుజన మేధావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారతదేశ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన నాయకుడు ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. అడుగడుగునా అవమానాలు భరిస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించి చట్టాలను వాటి రూపకల్పన చేసి పాలనాపరమైన విధానాఆర్థిక రాజకీయ సంఘసంస్కర్తగా కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని అన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు యువజన సంఘ నాయకులు, ప్రతి ఒక్కరు తమ వంతుగా విగ్రహం రూపొందించడంలో కృషి చేశారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం అనంతరం గ్రామంలో అంబేద్కర్ చత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించా రు. ఊరేగింపులో మహిళలు పెద్దలు చిన్నలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, ఎంపీటీసీ సంధ్యారాణి, ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ కోటపల్లి రాజు, వక్తలు కృష్ణ, వీరయ్య, అనంతయ్య, భాస్కర్, శివప్ప, అనిల్,పెద్ద ప్రభు, బాబుమియా, ముస్తఫా, శ్రీశైలం, వెంకటేష్, పోచయ్య,అంజయ్య, గ్రామ ప్రజలు తదితరులు బహుజన యువజన సంఘం మద్వాపూర్ ప్రెసిడెంట్ పి. వెంకటేశం, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ సెక్రెటరీ ఎండి ముస్తఫా, గొగళ్ల నర్సిములు, ఎండి.ఇస్మైల్, ఆరిఫ్, జి కృష్ణ, పి. రమేష్, రఘుపతి, పి.పవన్, పి నరేష్, శ్రీశైలం, డి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

